www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 20, జూన్ 2024 పేజీలు : 4






## కలెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు

- జిల్లాలో అధికార యంత్రాంగం సమిష్టిగా చేయడం వల్లే విజయవంతంగా సేవలందించా
- ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందించిన సహకారం మరువలేనిది కలెక్టర్: డా.ప్రియాంక అల

11నెలల పాటు భద్రాద్రి జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేసిన సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా నుంచి హైదరాబాదుకు బదిలీ అయిన కలెక్టర్ ప్రియాంక అల కు బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జిల్లాలో 11 నెలల పాటు పనిచేయడం ఆనందంగా ఉందని, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

- భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్

4లో..

## టమాట ట్లేవ్..

- సామాన్యుడికి కూర గాయలు
- టమాటా ధరలకు రెక్కలు

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** దేశ వ్యాప్తంగా కూరగాయల ధరలు తారెత్తిస్తున్నాయి. మరోవైపు టమాట ధరలు నానాటికీ దూసుకుపోతు న్నాయి. రోజురోజుకూ అంతకంతకు పెరుగుతున్న ధరలతో సామాన్యుడు బెంబేలెత్తిపోతున్నాడు. వారం కిందటి వరకు కిలో టమాట ధర రూ.30 నుంచి రూ.50 వరకు ఉంటే ఇప్పుడు ఏకంగా రెట్టింపై రూ.100కు చేరింది. ఆకాశాన్నంటుతున్న ధరలతో ఏం కొనలేని పరిస్థితి నెలకొంది. దీంతో కూరగాయల ధరలు సామాన్యులకు మోయలేని భారంగా మారిపోయాయి. ప్రతి కూర లోనూ తప్పని సరిగా ఉపయోగించే టమాట ఇప్పుడు భారంగా మారుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న టమాట ధరలు ఇటు ప్రజలతోపాటు అటు రీటైల్ మార్కెట్‌ను వణికిస్తోంది.గత కొద్ది రోజులుగా కూర గాయల ధరలు పెరుగుతూ నే వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ మార్కెట్ల లో కిలో టమాట రూ.100 పలుకుతోంది. నాగర్ కర్నూల్ రైతుబజార్ లో కిలో టమాట ధర రూ.100 కు చేరింది. కూరగాయలు కొనలేక ఆకుకూరలతో సరిపెట్టు కుందామంటే వాటి ధరలు కూడా మండిపోతున్నాయి. వారం క్రితం పాలకూర, తోటకూర, గోంగూరలాంటి ఆకుకూరలు గతంలో మిగతా2 లో..





## పురపాలక పాలనలో స్పష్టమైన మార్పు కనిపించాలి

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మున్సిపాలిటీలోని ప్రతి అంశంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలి
- పౌరుల సమస్యల పరిష్కారం కోసం సత్వరం హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు
- మున్సిపాలిటీలలో బెస్ట్ ప్రాక్టీసెస్ తెలుసు కునేందుకు స్టడీ టూర్
- ప్రత్యామ్నాయ స్థలానికి డంపింగ్ యార్డ్ తరలింపు
- మంథని మున్సిపాలిటీ పాలకవర్గం సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** మంథని మున్సిపాలిటీ పురపాలక పాలక వర్గం పాలనలో ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని పురపాలక కార్యాలయంలో నిర్వహించిన పాలక వర్గం సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పి.రమా దేవిలతో కలిసి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. పాలక వర్గ సమావేశంలో మంథని పురపాలక సంఘం చార్జెడ్ ఖర్చు వివరాలు, మంథని పట్టణ అభివృద్ధి, టి.యూ.ఎఫ్.ఐ. డి.సి నిధుల వినియోగంపై చర్చించారు. మిగతా2 లో..



## పెద్దపల్లి విజయ గాధను కొనసాగించాలి

- ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు
- ఉద్యోగుల శ్రేయస్సు దృష్ట్యా ప్రత్యేక హెల్త్, ఆర్థిక అక్షరాస్యత క్యాంపుల ఏర్పాటు
- సమర్థవంతంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ
- టాస్క్ సెంటర్ ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పన పై ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహణ

2లో

# పెద్దపల్లి విజయ గాధను కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

పెద్దపల్లి, ప్రతినిధి జూన్– 18 అక్షరం న్యూస్‌బీ రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో పెద్దపెల్లి జిల్లా కొనసాగిస్తున్న విజయగాధను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, కోయ శ్రీ హర్ష తెలిపారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీ నేపథ్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు, పెద్దపెల్లి జిల్లాకు కలెక్టర్ గా వచ్చిన కోయ శ్రీ హర్షకు స్వాగత కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారుల సంఘం, గెజిటెడ్ అధికారుల సంఘం, టీఎన్జిఓ సంఘం అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసిల్దార్ లు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి , జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లాపంచాయతీ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో తమకు ఉన్న అనుభవాలను తెలియజేశారు.

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ నిబంధనలు ప్రకారం ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ కృషి , నాయకత్వం ఉన్నాయని అధికారులు వెల్లడించారు. స్నేహపూర్వక వాతావరణం లో అధికారులంతా మంచి బృందంగా ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని, ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు ఉద్యోగుల శ్రేయస్సు గురించి ప్రత్యేకంగా ఆలోచించిన కలెక్టర్ ఉద్యోగులకు ప్రత్యేకంగా హెల్త్, ఆర్థిక అక్షరాస్యత క్యాంపులను ఏర్పాటు చేశారని అధికారులు తెలిపారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు వ్యక్తిగత జీవితంలో సైతం కొంతసమయాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించి, దానికి అనుగుణంగా ప్రభుత్వ కార్యక్రమాలను ఉద్యోగులకు ఇబ్బంది కల్గకుండా , అదే సమయంలో షెడ్యూల్ మేరకు ప్రభుత్వ లక్ష్యాలు చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా నిర్వహించారని అన్నారు.

ప్రతి ఉద్యోగి తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో పనిచేసే ఉద్యోగులందరికీ ప్రత్యేక హెల్త్ క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించారని, ప్రతి ఉద్యోగి ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేందుకు ఆర్థిక ప్రణాళిక రూపకల్పనకు ప్రత్యేక ఆర్థిక అక్షరాస్యత క్యాంపులు నిర్వహించారని, ప్రజలలో సైతం మంచి పేరు సాధించుకోవడంలో కలెక్టర్ సఫలీకృతులయ్యారని, పెద్దపల్లి జిల్లాను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో విశిష్ట కృషి చేసారని అన్నారు.

జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పని చేసే మల్టీ వర్కర్లందరికి కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కొంత కలెక్టరేట్ నిధులను వెచ్చించి బీమా కల్పించారని అన్నారు. ఉద్యోగుల శ్రేయస్సు గురించి ఆలోచించి మా హృదయంలో శాశ్వత స్థానాన్ని కలెక్టర్ సంపాదించారని సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఉద్యోగులు తెలిపారు.

లిఅందరి సహకారంతో జిల్లా అభివృద్ధి:లి

ఈ సందర్భంగా బదిలీ పై ఖమ్మం జిల్లా కలెక్టర్ గా వెళ్తున్న లికలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని, మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ప్రతిశాఖ అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించారని అన్నారు.

గత 11 నెలల కాలం చాలా మంచిగా గడిచిందని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయడంలో, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో తనకు స్థానిక ప్రజాప్రతినిధులు, అదనపు కలెక్టర్ లు, ఆర్డిఓలు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించారని అన్నారు.

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పూర్తి స్థాయిలో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, ఉద్యోగులు సఫలీ కృతులయ్యారని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను విజయవంతంగా సకాలంలో పూర్తి చేయడం కారణంగా సజావుగా ఎన్నికలు జరిగాయని అన్నారు. విద్యా వ్యవస్థలో మంచి మార్పులు తీసుకొని వచ్చే దిశగా లంచ్ అండ్ లెర్న్ బుధవారం, సమ్మర్ క్యాంప్ నిర్వహణ, రీడింగ్ రూమ్ ల ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలను మన జిల్లాలో అధికారులు, సిబ్బంది కృషితో అమలు చేశామని తెలిపారు.

ఉద్యోగులు ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయం నడవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు తన కుటుంబానికి సమయం కేటాయించాలని అన్నారు. మనకు ఒక పని ఉంటే అధికారులు ఏ విధంగా స్పందించాలని కోరుకుంటామో అదేవిధంగా మన కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మనం ప్రవర్తించాలని, ఈ అంశాన్ని ఉద్యోగులంతా గుర్తుంచుకోవాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టర్ స్థాయిలో మొదటి సారి సేవలు అందించిన పెద్దపల్లి జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, 11 నెలల కాలంలో తనకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోయ శ్రీ హర్ష గతంలో నారాయణ పేట జిల్లా కలెక్టర్ గా మంచి ప్రతిభ కనబర్చారని, ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని, నూతన కలెక్టర్ కు సైతం ఉద్యోగులు తమ సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న లినూతన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో గత 11 నెలల కాలంలో ముజమ్మిల్ ఖాన్ విశేషమైన సేవలు అందించారని , ఖమ్మం జిల్లాలో సైతం మంచి సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

భవిష్యత్తులో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో పెద్దపల్లి జిల్లా మరింత అభివృద్ధి సాధించే దిశగా తాను కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి స్నేహపూర్వక వాతావరణంలో సజావుగా గత 11 నెలల సమయం గడిచిందని, ఒత్తిడి లేకుండా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కలెక్టర్ సరైన మార్గదర్శకం చేశారని అన్నారు.

విద్యా శాఖ పై కలెక్టర్ తనదైన ముద్ర వేశారని, 10వ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాల సాధన కోసం కృషి చేశారని అన్నారు. మన సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా లంచ్ రూమ్ లు, గ్రంథాలయం, మన సాంస్కృతిక వారసత్వాన్ని చాటే విధంగా మ్యూజియం కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# పురపాలక పాలనలో స్పష్టమైన మార్పు కనిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ప్రజలు ఆశించిన మార్పును మనం చేసి చూపించాలని, దీని కోసం మనం మూడు రెట్లు కష్టపడి పని చేయాలని మంత్రి సూచించారు. ఇక నుంచి మంథని మున్సిపాలిటీ అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజలు హర్షించే విధంగా కౌన్సిలర్లు పనిచేయాలని, వీరికి అవసరమైన అన్ని రకాల తోడ్పాటు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. మున్సిపల్ పాలనలో దేశంలో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీస్ లను ఇక్కడ అమలు చేయాలని, దీని కోసం స్టడీ టూర్ ఏర్పాటు చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మున్సిపాలిటీలో అవసరం మేరకు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చే దిశగా వెంటనే మున్సిపల్ కార్యాలయంలో ఒక హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సమస్యలు, నీటి సరఫరా, మురికి కాలువ సమస్య, మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు దోహదపడేలా హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు కావాలని మంత్రి ఆదేశించారు. మంథని డంపింగ్ యార్డుకు వెంటనే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి తరలించాలని మంత్రి ఆదేశించారు. జనావాసాలకు దూరంగా ఉండే స్థలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమైన తరువాత కాలువలో నీటి ప్రవాహం ఆటంకం ఉండకుండా ముందస్తుగా చెత్త తొలగించి కాల్వలు శుభ్రం చేయాలని మంత్రి తెలిపారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రజలకు మెరుగైన సేవలు అందాలని, ప్రతి రోజూ ఉదయం పారిశుధ్య పనులు సకాలంలో ప్రారంభం కావాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అపరిశుభ్రత కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. చెత్త తరలింపు రెగ్యులర్ గా జరగాలని , పారిశుధ్య ఇన్స్ పెక్టర్ రెగ్యులర్ గా వార్డులు తనిఖీ చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని, భవిష్యత్తులో ఎటువంటి పొరపాటు రావద్దని అన్నారు. మంథని పట్టణంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని పట్టణంలో పెండింగ్ లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం టి.యూ.ఎఫ్.ఐ. డి.సి నుంచి ప్రత్యేకంగా 38 కోట్లు కేటాయించిందని, దీనికి సంబంధించి పనుల ప్రతిపాదనలను వారం, 10 రోజుల లోపు రూపొందించాలని, 15 రోజుల వ్యవధిలో క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంథని పట్టణం ఎంట్రెన్స్ ఆర్చ్, నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం, ఆసుపత్రి నిర్మాణం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ నిర్మాణం, సమీకృత తహసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మంత్రి కలెక్టర్ ను కోరారు. మంథని పట్టణంలో వేర్వేరుగా వెజ్ , నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మంథని పట్టణంలో పెద్ద ఎత్తున పచ్చదనం పెంచేందుకు కార్యాచరణ అమలు చేయాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక డ్రైవ్ ద్వారా వారికి అవసరమైన మొక్కలు అందించి పెంచాలని, గ్రీన్ మంథని, పరిశుభ్ర మంథని సాధన దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. మంథని పట్టణ వ్యాప్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి సూచించారు. అనంతరం మంత్రి మంథని మున్సిపల్ వార్డుల వారీగా ఉన్న సమస్యల గురించి కౌన్సిలర్లను అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మంథని మున్సిపల్ కమిషనర్ జి మల్లికార్జున స్వామి, సంబంధిత అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టమాట ల్లేవ్..

రూ.10కి 5 కట్టల చొప్పున ఇవ్వగా ఇప్పుడు రూ.20కి 3 లేదా 4, 5 చొప్పున అమ్ముతున్నారు. మరోవైపు మిర్చి ధర కూడా కిలో రూ.100 దాటింది. ఉల్లి కూడా ఘాటెక్కింది. ఈసారి సకాలంలో వానలు కురవకపోవడంతో కూర గాయల ధరలు పెరుగు తూనే ఉన్నాయి. గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు అప్పటికే పొలాల్లో ఉన్న టమాట పంట దెబ్బ తింది. దీంతో చాలా వరకు గ్రామల నుంచి పంట మార్కెట్లకు రావడం ఆగిపోయింది. స్థానికంగా టమాటలు దొరక్కపోవడంతో టమాట ధరలు పెరిగాయి. పరిస్థితులు ఇలాగే ఉంటే రాబోయే వారం, పది రోజుల్లో టమాట ధరలు రూ.200 వరకు చేరే అవకాశం ఉంది. టమాటనే కిలో రూ.100 ఉంటే మిగిలిన కూరగా యలు ఎలా కొనాలని సామాన్యులు వాపోతు న్నారు.

# కన్న తండ్రి కసాయివాడై కూతురిని హత్య చేశాడు

**- మియాపూర్ ఏసిపి నరసింహ రావు వెల్లడి.**

**శేరిలింగంపల్లి జూన్ 19 అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి ః** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 7న మైనర్ బాలిక (12) అనుమానాస్పద స్థితిలో మృతి కి సంబంధించిన కేసును మియాపూర్ పోలీసులు వారి స్టైల్ లో విచారించి బాలిక మృతికి సంబంధించిన (ఇంటి దొంగ) కన్నతండ్రి నీ ప్రధాన సూత్రధారిగా తేల్చారు. మియాపూర్ ఏసిపి నరసింహారావు, సిఐ దుర్గ రామలింగ ప్రసాద్, ఎస్సై రాజులతో కలిసి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ బాలిక మృతి కేసును ఛాలెంజ్ గా తీసుకున్నట్లు తెలిపారు, సీసీటీవీ ఫుటేజ్ ల ఆధారంగా ముమ్మరంగా దర్యాప్తు చేశారు.





కన్నవాడే కసాయివాడై కూతుర్ని కడతేర్చాడు..ఈనెల మొదటి వారంలో నరేష్, శారద దంపతులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఎల్లంపేట గ్రామం నుండి మియాపూర్ నడిగడ్డ తండాకు వలస వచ్చారు. బాలిక తండ్రి ఓ డెలివరీ కంపెనీలో పనిచేస్తూ ఫోన్లో అశ్లీల వీడియోలు చూస్తూ, మద్యానికి బానిసై, రోజు మొబైల్ ఫోన్లో అశ్లీల వీడియోలు చూస్తుండేవాడు, అనుకోకుండా నరేష్ మొబైల్ పనిచేయకపోవడంతో (ఫోన్ డిస్ప్లే) ఒత్తిడికి లోనయ్యాడు, ఈ క్రమంలో నరేష్ కూతురు వారి సొంత ఊరు కి వెళ్తానని చెప్పడంతో ఇదే అదునుగా భావించిన నరేష్ ఆమెను బస్సు ఎక్కించి వస్తాను అని చెప్పి బైక్పై తీసుకెళ్లి మియాపూర్ మెయిన్ రోడ్డు పైకి వచ్చాడు, అనంతరం అక్కడి నుంచి ఆమెను అదే బండిపై నడిగడ్డ సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లాడు, తన కోరిక తీర్చాలంటూ కూతురైనటువంటి బాలికను ఒత్తిడి చేశాడు, ఆ బాలిక గట్టిగా అరిచి అమ్మకు చెప్తానని అనడంతో, ఇంట్లో వాళ్లకు చెప్తే తన పరువు పోతది అని భావించి ఏమాత్రం కనికరం లేకుండా కూతురుని జుట్టు పట్టుకుని నేలకేసి కొట్టాడు, బాలిక ముక్కు చెవులలో నుండి రక్తం కారడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. అంతా 11 నిమిషాలలోనే కానిచ్చాడు..కేవలం 11 నిమిషాల్లో ఎవరిలోని బాలికను అతి మార్చి బయటకు వచ్చాడు. కాసేపటి తర్వాత బాలిక చనిపోయిందా లేదా అని చూసేందుకు మరోసారి మర్డర్ జరిగిన ప్రదేశానికి వెళ్లి చూశాడు, ఇలా వరుసగా మూడు రోజుల పాటు బాలిక మృతదేహాన్ని చూస్తూ వచ్చాడు నిందితుడు. అక్కడి నుండి వచ్చి భార్యతో కలిసి తన కూతురు మిస్ అయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏడు రోజుల తర్వాత బాలిక ఆచూకీ లభించడంతో పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టారు, నాలుగు టీంలను ఏర్పాటు చేసిన మియాపూర్ పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ లను అణువణువు పరిశీలించారు, ఈ విచారణలో బాలిక తండ్రి నరేష్ హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తానే హత్య చేసినట్లు బాలిక తండ్రి ఒప్పుకున్నాడని ఏసిపి నరసింహారావు తెలిపారు.

## ఘనంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి టౌన్ జూన్ 19 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలోని స్థానిక బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ముందు పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కో ఆర్డినేటర్ కమ్మరగోని చౌదరి గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తి రాజయ్య ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల ప్రవీణ్ పెద్దపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్ కుమార్ రంగాపూర్ గ్రామ శాఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి అశోక్ కాంగ్రెస్ నాయకులు గుర్రాల రాజు దాసరి కిషన్ కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి సుకుర్ పొగాకుల సదయ్య,రెడ్డిమల్ల రమేష్ నెరేళ్ల విజయ్ రొడ్డ దేవేందర్ గుర్రాల వాసు కనుకుల సదయ్య కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం



**రామగిరి పెద్దపెల్లి జిల్లా జూన్ 19 అక్షరం న్యూస్:** అర్జీ -3 డివిజన్ లో కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించే బేగంపేట కు చెందిన భోగ రమేష్ ఇటీవలఅనారోగ్యం తో మృతి చెందాడు. బుధవారం అర్జీ -3 ఎస్ అండ్ పిసి సిబ్బంది రూ. 42 వేలు, వివిధ కాంట్రాక్ట్ కంపేనికి చెందిన తోటి సెక్యూరిటీ గార్డ్ లు రూ. 38 వేలు బేగంపేట గ్రామం లో ఉంటున్నా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే రమేష్ తను చదువు కున్న నాటి సహా విద్యార్థులు రూ. 18వేలు అందించి తమ ఉదారతను చాటారు.

## రెండవ రోజు కొనసాగిన ఇ.పి.ఆపరేటర్ ట్రైయినీ డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 19 అక్షరం న్యూస్:** ఇ.పి.ఆపరేటర్ ట్రెయినీ (కేటగిరీ-5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి సింగరేణి సంస్థ అంతర్గత అభ్యర్థుల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో రామగుండం-2, 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల అభ్యర్థుల కోసం మూడు రోజుల పాటు నిర్వహించనున్న డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలలో భాగంగా మొదటి రోజైన మంగళవారం నాడు 120 మంది అభ్యర్థులకు గాను 101 మంది, రెండవ రోజైన బుధవారం నాడు 120 మంది అభ్యర్థులకు గాను 111 మంది హాజరయ్యారని కమిటీ ఛైర్మన్ ఎస్వో టు జీఎం జి.రఘుపతి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ పరీక్షలలో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న వ్రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుదన్నారు. ఈ డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలు చివరి రోజైన గురువారం కూడా కొనసాగుతాయని అన్నారు.

# అవునూర్ పాఠశాలలో పర్యావరణపై పోటీలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -19(అక్షరం న్యూస్ ):** ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ అనే థీమ్ లో భాగంగా బుధవారం ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 'ప్లాంట్ ఫర్ మదర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా . విద్యార్థులకు వాళ్ళ అమ్మ పేరు మీద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహనా . 'రెడ్యూస్ రీసైకిల్ రియూస్' అనే అంశంపై చిత్ర లేఖన పోటీలు గ్రామంలోని వందల సంవత్సరాలుగా ఉన్నటువంటి చెట్టు చెప్పినట్టుగా 'చెట్టు కండ్లు అనే వ్యాసరచన పోటీని నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో తమ యొక్క పాత్రని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది అన్నారు,సుమారుగా 100 మంది విద్యార్థులు ఈ మూడు రకాల పోటీలలో పాల్గొన్నారని తెలిపారు మంచి పర్యావరణ ప్రవర్తనను ప్రోత్సహించడానికి విద్యార్థులు తమ తల్లిదండ్రులను, ఇరుగు పొరుగు కమ్యూనిటీలను ప్రభావితం చేయడానికి చేరుకోగలకార్యక్రమం అని,. ఇది సిలబస్ లేదా పాఠ్యాంశాల పరిమితులకు మించి పర్యావరణ భావనలు మరియు చర్యలను అన్వేషించడానికి విద్యార్థులకు శక్తినిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్, శారద, లక్ష్మీనారాయణ,గణేష్,విశ్వనాథ్,సువర్ణ, పద్మలత, మనోహర్, దీప్తి,కవిత, ఉమా, పీఈటీ సురేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిఎస్సి పరీక్షను వాయిదా వేయాలి..

**- డీఎస్సీ సన్నద్ధతకు మూడునెళ్ల గడువునివ్వాలి....**

**- కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్...**



**మహబూబాబాద్/కేసముద్రం/జూన్ 19/అక్షరం న్యూస్:** డీఎస్సీ పరీక్షను వాయిదా వేసి డీఎస్సీ సన్నదత్తకు మూడు నెలల గడువునివ్వాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కామకోని శ్రవణ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడారు.. ఇటీవలే జరిగిన టెట్ పరీక్షలో ఉత్తర్ణులై డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల ప్రిపరేషన్ గడువు ఇవ్వాలని,మార్చి నెలలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నోటిఫికేషన్ విడుదల కాగా అభ్యర్థులు పూర్తి సమయం దాని ప్రిపరేషన్‌కే కేటాయించారాని,జూలైలో నిర్వహించే డీఎస్సీ పరీక్ష సిలబస్‌ను చదివేందుకు వారికి సమయం లేదన్నారు. డీఎస్సీలో టెట్ మార్కులకు వెయిటేజీ ఉన్నది కావున వారు టెట్ పరీక్షకు పూర్తిస్థాయిలో సన్నద్ధం అయ్యారని తెలిపారు. డీఎస్సీ టెట్ సిలబస్‌లు వేర్వేరుగా ఉన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అభ్యర్థులకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇన్ని రోజులు టెట్ పరీక్షకు సన్నద్ధమైన విద్యార్థులు ఈ స్వల్ప కాలంలో డీఎస్సీ సిలబస్ ను పూర్తి చేయలేరని దీంతో వారిపై ఒత్తిడి పెరిగి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోవడంతో పాటు మానసిక ఆత్మ విశ్వాసన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ అంశాలన్నింటిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని డీఎస్సీ నిర్వహణ తేదీలను జూలై 17 నుంచి కాకుండా అక్టోబర్‌లో నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. డీఎస్సీ అభ్యర్థులను ఒత్తిడికి గురి చేయకుండా మానవతా దృక్ఫథంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని,అదేవిధంగా ఈ మధ్య కాలంలో బదిలీలు మరియు పదోన్నతులతో ఖాళీ అయిన పోస్టులను ప్రస్తుతం నోటిఫికేషన్ కు కలిపి మొత్తం 25 వేల మెగా డిఎస్సి ప్రకటించి మరో 3 నెలల తర్వాత పరీక్ష నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# పిల్లలకు పోషకాహారం అందజేయాలి

**- మహబూబాబాద్ జిల్లా,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 19/అక్షరం న్యూస్:** అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భీనీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.
మహబూబాబాద్ జిల్లా, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా సంక్షేమ అధికారి, సి. డి.పి.ఓ లు, సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలని అన్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లల హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పోషకాహారం పంపిణీ చేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదల ఎత్తు బరువులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూల్స్ యాక్టివిటీస్‌లో పిల్లలు ఆట పాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. అంగన్‌వాడీకేంద్రాల్లో పంపిణీ చేసే కోడిగుడ్లు నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకోవాలని తెలిపారు. పాలు, పప్పు, కూరగాయలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు మధ్యాహ్నం అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలాఅవగాహన కల్పించాలని టీచర్లకు సూచించారు. ప్రసవం తర్వాత బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలను తెలియజేయాలని తెలిపారు.ఎస్ ఏ ఎం మరియు ఎం. ఏ. ఎం పిల్లలకు 180 రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ తో ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ తో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరి%శీ%చరాదని, ప్రతి ఒక్క అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీలు నిర్వహించాలని, అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సి.డి.పి.ఓ.లు, అంగన్ వాడీ సూపర్వైజర్స్, పాల్గొన్నారు.





# కలెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో తొలిసారిగా కలెక్టర్ గా పని చేసిన అనుభూతి మరువలేనిదని, అటు వరదల సమయంలో ఇటు ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేసి విజయవంతంగా సేవలందించారని అభినందించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పాటిల్ ను ఈసందర్భంగా డాక్టర్ ప్రియాంక అల సన్మానించారు. కలెక్టర్ ను సన్మానించిన వారిలో డిఆర్డిఓ విద్యాచందన, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, డిఆర్డి ఏ అదనపు పీడీ ఎన్. రవి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.













# విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యం..

**- జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 19 (అక్షరంన్యూస్):** విద్యతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యకు తొలి ప్రాధాన్యతనిస్తామని అన్నారు. విద్యాశాఖలో ప్రాధాన్యత ఇవ్వవలసిన అంశాలపై ఆయన మార్గదర్శనం చేశారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం పాఠశాలలో అవసరమైన భౌతిక వనరులు, మౌళిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. సకాలంలో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం వంటివి అందిస్తున్నామన్నారు. విద్యార్థుల నమోదు శాతం, నిలకడ మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండేలా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఒక్కరోజు ఒక విద్యార్థి పాఠశాలకు గైర్హాజరైతే దానికి కారణం తెలుసుకొని ఒక రిజిస్టర్లో నమోదు చేయాలని, తరచుగా విద్యార్థులు గైర్హాజరైతే సంబంధిత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆ విద్యార్థుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, విద్యార్థి గైర్హాజరును తగ్గించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల హాజరు ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయుల హాజరు కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ తమ విధి నిర్వహణను చేయాలని ఆయన అన్నారు. ఇకనుంచి ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును జిల్లా స్థాయి వరకు మానిటర్ చేయాలనికలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు, నిలకడను పెంచడానికి పిటిఎం సమావేశాలు ఉపయోగపడతాయని తెలిపారు. అందువల్ల పిటిఎం కు పూర్తిస్థాయి ప్రాధాన్యత నివ్వాలని కోరారు. పిటిఎం (పేరెంట్, టీచర్స్ మీటింగ్) లో చేపట్టవలసిన అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ కూడా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఒక వారం రోజుల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని, తదనంతరం క్లస్టర్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల నమోదు నిలకడ, బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు ఇతర అంశాలపై చర్చించాలని తెలిపారు. అనంతరం మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయుల సమావేశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. సోమశేఖర్ శర్మ, సీఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కె. రవికుమార్, కోఆర్డినేటర్లు రామకృష్ణ, భూలక్ష్మి , భాను ప్రకాష్, పాపారావు, డిఎస్ఓ జగదీష్, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# తొలిదశ ఉద్యమకారుడు సుగ్గల ఈశ్వరలింగం సన్మానం



**ఖమ్మం/తల్లాడ జూన్ 19 (అక్షరంన్యూస్):** తొలిదశ ఉద్యమకారుడు సుగ్గాలఈశ్వర లింగం ని (87)మలిదశ ఉద్యమకారుడు,జిల్లా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్ కాంతేశ్వర రావు, ఆయన స్వగృహంలో సన్మానించడం జరిగింది,తొలినాళ్ళలో 1967-1972 ఉద్యమంలో ఆయన జిల్లా కన్వీనర్ గా పనిచేసి జైల్ జీవితం గడిపినట్లు చెప్పారు,పోలీసు దాడులలో ఆయనను విపరీతమైన ఒత్తిడి గురిచేసి, విపరీతంగా దెబ్బలు తిన్నట్లు చెప్పారు. శీలం. శిద్దారెడ్డి, జలగం. వెంగళరావు,మర్రి చెన్నరెడ్డి మొదలైన వారు అన్ని సందర్భాలలో వారి గృహానికి వచ్చినట్లు చెప్పారు,తెలంగాణ కోసం తన అస్తులిని సైతం పణంగా పెట్టినట్లు చెప్పారు. ఇలాంటి నిజమైన ఉద్యమకారులకు గుర్తింపులేదని, విరు కష్టపడి తెచ్చిన తెలంగాణ పలాలు వేరే వారు అనుభవిస్తున్నట్లు ఆయన ఆవేదన వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యమ సంఘం ప్రధాన కార్యదర్శి డి రామకోటం రాజు, వై కృష్ణ బాబు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ . జూన్ 19 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఐ ఎన్ టి యు సి భవన్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు" రాహుల్ గాంధీ" జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ దేశంలో యువతకు ఆదర్శమని ,రానున్న రోజుల్లో భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచిగా నిలుస్తారని ,కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి వారికి ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల భరోసా కల్పించడం జరిగిందని, భవిష్యత్తులో బిజెపికి అడ్డుకట్ట వేసి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా రాహుల్ గాంధీ నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ వంగా లక్ష్మీపతి గౌడ్ ,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , ఆర్ జీ1 వైస్ ప్రెసిడెంట్ కే. సదానందం ,మల్లికార్జున్, రవికుమార్, ఆంజనేయులు, మోహన్, సాయి కృష్ణ, సత్తిరెడ్డి ,తిరుపతి ,సతీష్ గౌడ్, నగేష్ ఇంకా తదితర నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ఆదివాసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలి



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 19/ అక్షరం న్యూస్:**-ప్రతి ఏటా గోదావరి ముంపుకు గురౌతున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి డిమాండ్ చేశారు. ఏకన్న గూడెం గ్రామ ఆదివాసి మహిళలతో కలసి బుధ వారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారిని స్వర్ణలత,తహాశీల్దార్ వీరభద్ర ప్రసాద్,ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, ఎంపీఓ హన్మంతు,లకు తహాశీల్దార్ కార్యాల యంలో వినతి పత్రాన్ని అందజేశారు. గోదావరి వరదల వల్ల ఏజెన్సీ గ్రామాల ఆదివాసీలు అవస్థలు పడకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతియేటా గోదావరి ఉప్పొంగి తమ గ్రామాన్ని ముంచు తోందని తెలిపారు. వరద నీటితో ఇండ్లలోకి వస్తున్న పాము,తేళ్లు కాట్లతో చాలామంది ప్రాణాలు కోల్పోయారని మహిళలు ఆవేదన వెలిబుచ్చారు. ముంపుకు గురైన ప్రతిసారి.. గ్రామానికి అనుకోని ఉన్న అడవిలో స్థావరాలు ఏర్పాటు చేసుకొని తల దాచుకుంటున్నా మని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తాము నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని తహాశీ ల్దార్ ను కోరారు. రానున్న రోజుల్లో దుమ్ము గూడెం సీతారామ ప్రాజెక్ట్, పోలవరం ప్రాజెక్ట నిర్మాణాలు పూర్తయితే వచ్చే బ్యాక్ వాటర్ వల్ల గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ గ్రామాలన్నీ నిత్యం ముంపులోనే ఉంటాయని ఆందోళన చెందారు. రానున్న రోజులలో జరగబోయే ప్రమాదాలను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరినారు. జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ఏ ఎన్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్,ఏకన్న గూడెం గ్రామ ఆదివాసీ మహిళలు కార్యక్రమం లో పాల్గొన్నారు.